నమస్తే తెలంగాణ
సిద్దిపేట
I | హైదరాబాద్, మంగళవారం 22 ఏప్రిల్ 2025 | SIDDIPET

బీఆర్ఎస్ సత్తాచాటుదాం

- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఝరాసంగం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఝరాసంగం, ఏప్రిల్ 21 : ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఝరాసంగం మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేద్దామని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంస్ చైర్మన్ శివకుమార్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్‌హాల్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఇటీవల మరణించిన కప్పాడ్ గ్రామ అధ్యక్షుడు రాచన్న పటేల్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, బీఆర్ఎస్ ఝరాసంగం మండల అధ్యక్షుడు వెంకటేశం, తట్టు నారాయణ, నర్సింలు, సంజీవ్‌రెడ్డి, ఝరాసంగం పట్టాణాధ్యక్షుడు ఎజాజ్‌బాబా, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న బీఆర్ఎస్ జెండా గద్దెలు

ముస్త్యాలలో ముస్తాబైన జెండా గద్దె

చేర్యాల, ఏప్రిల్ 21: పట్టణంతో పాటు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండల కేంద్రాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా గద్దెలు ముస్తాబతున్నాయి. పార్టీ ఆవిర్భావం, ఉద్యమం, పార్టీ కార్యక్రమాల సమయంలో చేర్యాలలో నిర్మించిన జెండా గద్దెలను బీఆర్ఎస్ నాయకులు అలంకరిస్తూ వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 27వ తేదీలోగా జనగామ నియోజకవర్గంలోని అన్ని గ్రామా ల్లో జెండా గద్దెలు ఉన్నచోట వాటిని ముస్తాబు చేయడం, లేని చోట కొత్తగా నిర్మించడంతో పాటు మరమ్మతులుంటే పూర్తి చేసి జెండాలు ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో గులాబీ శ్రేణులు జెండా గద్దెలను ముస్తాబు చేసే పనిలో పడ్డారు. చేర్యాల ప్రాంతంలో మొట్టమొదటగా మండలంలోని ముస్త్యాలలో బీఆర్ఎస్ జెండా గద్దె ముస్తాబైంది.

రజతోత్సవానికి భారీగా తరలిరావాలి

మనోహరాబాద్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి, ర్యాకల శేఖర్‌గౌడ్

హాజరైన మనోహరాబాద్ మండల నాయకులు, కార్యకర్తలు

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్, ఏప్రిల్ 21: పార్టీ కోసం కష్టపడి పనిచేసేవారికి తప్పక గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు శేఖర్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్‌లోని శుభం గార్డెన్స్‌లో సోమవారం బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం చలో ఎల్కతుర్తి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభకు భారీగా నాయకులు, కార్యకర్తలు హాజరవ్వాలని కోరారు. అలవికాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కిందన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణను తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణగా మార్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ 15 నెలల పాలనలో మళ్లీ తెలంగాణ ఆగమైందన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విసుగు చెందారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ ఘనవిజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నవనీతా రవి ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ పొట్టోళ్ల లతావెంకట్‌గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రతన్‌లాల్, యూత్ అధ్యక్షుడు రాహుల్‌రెడ్డి, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు నరేశ్, భిక్షపతి, ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేణుకుమార్, సాయిరాంగౌడ్, మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణ, ఆనంద్, నరేందర్‌గౌడ్, నర్సింహులు, మహబూబ్‌రెడ్డి, పాల్గొన్నారు.

హరితసేనలో భాగస్వాములు కావాలి

మొక్క నాటి నీరుపోస్తున్న యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మర్కూక్, ఏప్రిల్ 21: హరితహారాన్ని స్ఫూర్తిగా తీసుకొని హరితసేన కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ స్థాపించిన గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా హరితసేన ఆధ్వర్యంలో సోమవారం అంగడికిష్టాపూర్‌లో మాజీ సర్పంచ్ దుద్దెడ రాములుగౌడ్, హరితసేన జిల్లా ఇన్‌చార్జి చెప్యాల రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం మొదలు కాకముందే ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలని కేసీఆర్ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత హరితహారం పేరుతో కోట్లాది మొక్కలు నాటి హరిత తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. కేసీఆర్ అడుగు జాడల్లో నడుస్తూ జోగినపల్లి సంతోష్‌కుమార్ గ్రీన్ చాలెంజ్, హరితసేన పేరుతో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేస్తూ 20 కోట్లకు పైగా మొక్కలు నాటారని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు

బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్, ఏప్రిల్ 21: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కొండాపూర్, మనోహరాబాద్ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మాజీ ఎంపీపీ పురం నవనీతా రవి ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ పొట్టోళ్ల లతావెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు శేఖర్‌గౌడ్ బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజలంతా కేసీఆర్ పాలన కోరుతున్నారు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

- అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

మునిపల్లి, ఏప్రిల్ 21 : కాంగ్రెస్‌కు ఓటేసి తప్పుచేశామని, మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలంతా కోరుతున్నారని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ శివారులోని శ్రీసాయి గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చంటి క్రాంతికిరణ్ మాట్లాడుతూ.. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సంక్షేమం ఆగిపోయిందని, పథకాలు సరిగ్గా అమలు కావడం లేదని, అభివృద్ధి అటకెక్కిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, హామీలు బుట్టదాఖలైనట్లు తెలిపారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బహిరంగ సభకు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు గులాబీ శ్రేణులు, ప్రజలు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని, సభ అనంతరం తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. సమావేశంలో నాయకులు జైపాల్‌రెడ్డి, సాయికుమార్, భాస్కర్, మంతూరి శశికుమార్, రమేశ్, శ్రీనివాస్, ఏడ్ల శంకర్, విఠల్, శివకుమార్, రాజశేఖర్, ఆనంద్‌రావు, మౌలానా, రాంచందర్‌రావు పంతులు, కుతుబొద్దీన్, వెంకటేశం, మొగులయ్య, ప్రభు, మొగులయ్య, శంకరయ్య, సుధాకర్, శ్రీనివాస్, నాగేశ్, పాండు, సుభాష్, దుర్గయ్య, మల్లేశం, ఈశ్వరప్ప పాల్గొన్నారు.

భూములు ఇచ్చేది లేదు

రామాయంపేటలో అధికారులతో భూ నిర్వాసితుల వాగ్వాదం

- మెదక్-ఎల్కతుర్తి బైపాస్ సర్వేను అడ్డుకున్న భూ నిర్వాసితులు
- అధికారులతో రైతుల వాగ్వాదం

రామాయంపేట, ఏప్రిల్ 21: తమ భూముల్లో నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణం వద్దని, బలవంతంగా భూసేకరణ చేపడితే ఆత్మహత్యలు చేసుకుంటామని భూ నిర్వాసితులు హెచ్చరించారు. మెదక్-ఎల్కతుర్తి రోడ్డు సర్వే పనులను సోమవారం రామాయంపేటలో భూనిర్వాసితులు అడ్డుకుని అధికారులతో వాగ్వాదానికి దిగారు. తమ భూములు ఇచ్చేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎన్‌హెచ్ఏఐ డీఈ ఇన్నయ్య, రామాయంపేట తహసీల్దార్ రజినీకుమారి, సీఐ వెంకటరాజగౌడ్, ఎస్సై బాలరాజులు అక్కడికి చేరుకుని భూనిర్వాసితులను సముదాయించారు. భూమి కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం చెల్లిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. తమకు నష్టపరిహారం వద్దని, తమ భూములు లాక్కోవద్దరని నిర్వాసితులు నినాదాలు చేశారు. తమకు న్యాయం చేస్తానని, అండగా ఉంటానని బీజేపీ ఎంపీ రఘునందర్‌రావు నమ్మించి మోసం చేశాడని నిర్వాసితులు ఆరోపించారు. ఎక్కడా బైపాస్ నిర్మాణం చేపట్టడం లేదని, కేవలం రామాయంపేటలో ఎందుకు చేపడతారని అధికారులను నిర్వాసితులు నిలదీశారు.

వ్యాపారుల సహకారం మరువలేనిది

సిద్దిపేటలో కూలిపని చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులకు కూలి అందజేస్తున్న వ్యాపారులు

- సిద్దిపేట బీఆర్ఎస్ నాయకులు రాజనర్సు, సంపత్‌రెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్ 21: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లేందుకు దారి ఖర్చుల కోసం సిద్దిపేట వర్తక వ్యాపారులు అందించిన సహకారం మరువలేనిదని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజనర్సు, సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు సిద్దిపేటలోని నందిని శ్రీనివాస్ రైస్‌మిల్లులో, సిద్దిపేట ట్రాన్స్‌పోర్టు, ఎస్ఆర్ సీడ్స్, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి డెయిరీ ఫాంలో కూలిపని చేశారు. నందిని శ్రీనివాస్ మిల్లులో కూలిపనికి లక్ష రూపాయలు, ఎస్ఆర్ సీడ్స్ యజమాని కూర శ్రీనివాస్ రూ.50వేలు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి రూ. 5వేలు, సిద్దిపేట ట్రాన్స్‌పోర్టు యాజమాన్యం రూ. 2వేలు పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డికి అందించి రజతోత్సవ సభకు తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఈనెల 27న జరిగే రజతోత్సవ సభకు సిద్దిపేట నుంచి భారీ సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చూడాలని ప్రజలందరూ కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎల్కతుర్తి సభకు సిద్దిపేట నుంచి సుమారు 30 వేల మంది నాయకులు, కార్యకర్తలు తరలివెళ్తామని తెలిపారు. యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మరో 2వేల మందితో సిద్దిపేట నుంచి ఎల్కతుర్తి వరకు పాదయాత్రగా సభకు వెళ్లనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ హామీల అమలులో, పాలనలో ఘోరంగా విఫలమైనట్లు బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు బర్ల మల్లికార్జున్, తాడూరి సాయిశ్వర్‌గౌడ్, నాగరాజు రెడ్డి, కలకుంట్ల మల్లికార్జున్, అరవింద్‌రెడ్డి, మోయిజ్, తిరుమల్‌రెడ్డి, గుడాల శ్రీకాంత్, మోహన్‌లాల్, పోశెట్టి శ్రీకాంత్, బచ్చు రమేశ్, జువ్వన్న కనకరాజు, రామస్వామి, పోన్నమల్ల రాములు, రెబల్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

కుమార్తెలతో కలిసి తల్లి ఆత్మహత్యాయత్నం

- ఇద్దరు చిన్నారులు మృతి

చిన్నారుల మృతదేహాల వద్ద రోదిస్తున్న మమత

తూప్రాన్, ఏప్రిల్ 21: భర్త లేకపోవడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు తాళలేక తన ఇద్దరు కుమార్తెలతో సహా వాగులో దూకి ఓ వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో పిల్లలు ఇద్దరు మృతిచెందగా, తల్లి ప్రాణాలతో బయటపడిన ఘటన సోమవారం మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తూప్రాన్ ఎస్సై శివానందం వివరాల ప్రకారం.. శివ్వంపేట మండలం దంతాన్‌పల్లికి చెందిన మమతకు మాసాయిపేటకు చెందిన వడ్డేపల్లి స్వామితో తొమ్మిదేండ్ల క్రితం వివాహం జరిగింది. మమతకు పూజిత (7), తేజస్విని (5) అనే ఇద్దరు కూమార్తెలు ఉన్నారు. ఐదేండ్ల క్రితం వడ్డేపల్లి మమత భర్త అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో మమత దంతాన్‌పల్లిలోని తన పెంపుడు తల్లి మైసమ్మ వద్ద పిల్లలతో కలిసి కూలిపనులు చేసుకుంటూ జీవిస్తున్నది. సోమవారం మమత తన పిల్లలను తీసుకుని తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ శివారులోని హల్దీ వాగు చెక్‌డ్యామ్ వద్దకు వెళ్లి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన స్థానికులు మమతను కాపాడగా, అప్పటికే పిల్లలు గల్లంతయ్యారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పిల్లల కోసం గాలించగా, ఇద్దరు పిల్లల మృతదేహాలు లభించాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

కాంగ్రెస్ సర్కారు వెన్నులో వణుకు పుట్టాలి

- బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి

గుమ్మడిదలలో మాట్లాడుతున్న ఆదర్శ్‌రెడ్డి

గుమ్మడిదల, ఏప్రిల్ 21: ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేద్దామని, ఈ సభతో అధికార కాంగ్రెస్ వెన్నులో వణుకు పుట్టాలని బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి అన్నారు. సోమవారం గుమ్మడిదలలోని చంద్రారెడ్డి గార్డెల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదర్శ్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ బహిరంగ సభతో బీఆర్ఎస్ సత్తా ఏమిటో పాలక కాంగ్రెస్‌కు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ సర్కారు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ శ్రేణులు పోరాటం చేయాలన్నారు. గద్దెనెక్కిన తర్వాత సీఎం రేవంత్ ఆరు గ్యారెంటీలను, హామీలను మరిచారని విమర్శించారు. గుమ్మడిదల మండ లం నల్లవల్లి సమీపంలోని ప్యారానగర్‌లో డంపింగ్‌యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ 76 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు. గుమ్మిడిదల మండలం నుంచి సభకు శ్రేణులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ధర్మారెడ్డి, చిమ్ముల నర్సింహారెడ్డి, గోపాల్, ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, చిమ్ముల మల్లారెడ్డి, మంద భాస్కర్‌రెడ్డి, డి.శంకర్, రాజశేఖర్, నరహరి, సాయిరెడ్డి, పద్మారెడ్డి, అమ్మగారి రవీందర్‌రెడ్డి, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, కాలకంటి రవీందర్‌రెడ్డి, సదానందరెడ్డి, మహిపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ: ముగ్గురి దుర్మరణం

- మరో ఆరుగురికి తీవ్రగాయాలు

కౌడిపల్లి, ఏప్రిల్ 21 : ఎదురెదురుగా అతివేగంగా వచ్చి రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతిచెందగా, మరో ఆరుగురికి తీవ్రగాయాలైన ఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని వెంకట్రావ్‌పేట శివారులో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కౌడిపల్లి పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్ సూరారం ప్రాంతానికి చెందిన మహమ్మద్ అలీ తన ఆల్టో కారులో ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి బయలుదేరి నర్సాపూర్‌లోని పెద్దబిడ్డ పిల్లలను తన కారులో ఎక్కించుకొని కొల్చారం మండల కేంద్రంలోని దర్గావద్ద నిద్రచేయడానికి బయలుదేరారు. వెంకట్రావ్‌పేట శివారులోని కల్వర్టు వద్దకు రాగానే అతివేగంగా ఎదురుగా వస్తున్న స్విఫ్ట్ కారు మహమ్మద్ అలీ కారును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు కార్ల ముందు భాగాలు నుజునుజ్జు అయ్యాయి. ముందు కూర్చున్న మహమ్మద్ అలీ(50)కారులో మృతిచెందగా, అతని భార్య అజీమాబేగం (45)ను దవాఖానకు తరలించగా మృతిచెందింది. ఏడాది వయస్సున్న చిన్నారి గౌస్ నర్సాపూర్ దవాఖానకు తరలించగా మృతి చెందాడు. క్షతగాత్రులు సమ్రీన్‌కు ఎడమ కాలు, ఎడమ చేతికు బలమైన గాయమైంది. హీరాం, నీలోఫర్ సుల్తానియా, హుస్సేన్, సనాబేగం, జునేరా సుల్తానాలకు బలమైన గాయాలు కాగా, వారిని దవాఖానకు తరలించారు. మృతుడి తమ్ముడు మహమ్మద్ అబ్బాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్‌రెడ్డి తెలిపారు. మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సోమవారం నర్సాపూర్ సీఐ జాన్‌రెడ్డితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు.

నుజ్జునుజ్జయిన కారు ముందుభాగం

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

రానున్న రోజులు బీఆర్ఎస్‌వే..

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుదాం
- రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- అమీన్‌పూర్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి

అమీన్‌పూర్, ఏప్రిల్ 21: రానున్న రోజులు బీఆర్ఎస్‌వే అని, త్వరలోనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి అన్నారు. సోమవారం అమీన్‌పూర్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, సీఎం రేవంత్ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అనవసరంగా ఓటువేసి గెలిపించామని ప్రజలు బాధపడుతున్నారని, మనమంతా కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 27న వరంగల్‌లోని ఎల్కతుర్తి వద్ద నిర్వహిం చే బీఆర్ఎస్ రజతోత్సవ సభను దండులా తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడులు బాల్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశంగౌడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, కవితా శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, విజయవెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభ వాల్‌పోస్టర్ విడుదల

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించి వాల్ పోస్టర్‌ను మున్సిపల్ పరిధిలో బీరంగూడలో సోమవారం స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఆదర్శ్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సభకు కనీవినీ ఎరుగని రీతిలో బీఆర్ఎస్ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కవితా శ్రీనివాస్‌రెడ్డి, కల్పనా ఉపేందర్ రెడ్డి, బిజిలి రాజు, నాయకులు జగదీశ్ ప్రమోద్ రెడ్డి, గోపాల్ మల్లేశ్, కాటా సునీతా రాజేశ్‌గౌడ్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్: బీరంగూడలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆదర్శ్‌రెడ్డి

అమీన్‌పూర్ సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు